క్లుప్తంగా

వర్గీకరణపై హామీని నిలబెట్టుకోవాలి


సంగ్రామ యాత్రలో మాట్లాడుతున్న నాయకులు

సీఎస్‌పురం: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆదిమూలపు ప్రకాష్, ఎంఎస్పీ జిల్లా నాయకుడు రావినూతల కోటయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీఎస్ పురం మండల అధ్యక్షుడు జేపీ రాజులు డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని వచ్చే నెల 4న హైదరాబాద్, విజయవాడ నగరాలను ముట్టడించాలని చేపట్టిన మాదిగ సంగ్రామ యాత్ర బుధవారం సీఎస్‌పురం చేరింది. బలభద్ర శ్రీను, కేసనపల్లి ఏసుదాసు, బలభద్ర దైవసహాయం, సూరిపోగు రమేష్ లు పాల్గొన్నారు.

పామూరు: ఎస్సీ వర్గీకరణ కోరుతూ చేపట్టిన మహాసంగ్రామ పాదయాత్ర బుధవారం రాత్రి పామూరు చేరింది. ఈసందర్భంగా స్థానిక వైఎస్సార్‌సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు జలదంకి నరసింగరావు మాదిగ మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణచేసి పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు.

నేడు పొన్నలూరు హైస్కూల్ వార్షికోత్సవం

పొన్నలూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం బి.వెంకట్రావు తెలిపారు. అలాగే పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మాలకొండ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలి

ఉలవపాడు: ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ దేవస్థానం చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు. వైఎస్సార్ సీపీకి బీసీలు వెన్నెముక అని, చాలా కాలంగా ఖాళీగా ఉన్న ఈ పదవికి వెంటనే బీసీలను నియమించాలని కోరారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం


చెక్కును ఆలయ పూజారులకు అందజేస్తున్న దాత

కనిగిరి(సీఎస్‌పురం): మండల పరిధిలో అయ్యలూరివారిపల్లి సమీపంలోని తిరుమలనాథ స్వామి ఆలయానికి దాత రూ.లక్ష విరాళం ఇచ్చినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తులబందుల చలమయ్య నాయుడు తెలిపారు. అయ్యలూరివారిపల్లి గ్రామానికి చెంది హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న పి.శివరామకృష్ణ బుధవారం చెక్కును ఆలయ పూజారులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు

చిన్నారులకు దుస్తుల పంపిణీ


చిన్నారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సొసైటీ సభ్యులు

కందుకూరుఅర్బన్: శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డు వద్ద 40 మంది చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో చక్కా వెంకటకేశవరావు, సొసైటీ అధ్యక్షుడు రవ్వా శ్రీనివాసరావు, సభ్యులు ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ల కృష్ణ, మణికంఠ , యాదాల శ్రీనివాసులు, రామ్‌చరణ్ తేజ, చిన్ని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం


నాగమ్మ (ఫైల్)

అద్దంకి రూరల్: రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో బుధవారం నేత్రదానం నిర్వహించారు. క్లబ్ సభ్యు డు కూరపాటి వంశీకృష్ణ అమ్మమ్మ మలాదినాగమ్మ మంగళవారం మృతి చెందింది. వంశీకృష్ణ వారి అమ్మ రమణమ్మ అనుమతితో గుంటూరు శంకర నేత్రాలయం డాక్టర్ అపర్ణ మృతురాలి నేత్రాలను సేకరించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీ కృష్ణ, కోశాధికారి తమ్మన శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, గోరంట్ల పేరయ్య, కొవి సీతయ్య, మన్నం త్రిమూర్తులు, కిరణ్ పాల్గొన్నారు.

శోభకృత్ నామ సంవత్సరం..
షడ్రుచుల సమ్మేళనం


పామూరులో ప్రత్యేక అలంకరణలో రుక్మిణి సత్యభామా సమేత మదనవేణుగోపాలస్వామి మూలవిగ్రహమూర్తి


కనిగిరిలో పూజలు చేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్


టంగుటూరు : వల్లూరమ్మ ఆలయంలో జిల్లా జడ్జి భారతికి తీర్థప్రసాదాలు అందజేస్తున్న అర్చకులు

- ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేసిన పండితులు
- తెలుగు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు, అధికారులు
- వల్లూరమ్మ ఆలయంలో జిల్లా జడ్జి భారతి పూజలు

టంగుటూరు/మర్రిపూడి/సింగరాయకొండ/పొన్నలూరు: శోభకృత్ నామ సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని శాస్త్రం చెబుతోందని పండితులు పేర్కొన్నారు. ఉగాది పర్వదినాన్ని కొండపి నియోజకవర్గ ప్రజలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణం చేసి ఉగాది పచ్చడి పంచిపెట్టారు.

✦ టంగుటూరు మండలంలోని వల్లూరమ్మ దేవస్థానంలో అమ్మవారికి అభిషేకం, సహస్ర నామార్చన నిర్వహించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి భారతికి ఈఓ బి.రమేష్, ఆలయ చైర్మన్ కాశే శ్రీనివాసులు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

✦ పాతసింగరాయకొండలోని వరాహలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం, కళ్యాణోత్సవం వేడుకగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ట్రస్టు బోర్డు సభ్యులు, ఈఓ పి.కృష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని ఆలయాల్లో అభిషేకాలు, పలుచోట్ల హోమాలు నిర్వహించారు.

✦ మర్రిపూడిలోని విష్ణుమూర్తి ఆలయంలో పురోహితుడు గంగ్రకోట శ్రీనివాసశర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఉగాది రోజున పంచాంగం వినడం వల్ల సిరి సంపదలు పెరుగుతాయని చెప్పారు. అలాగే అభయఆంజనేయస్వామి ఆలయంలో నారాయణం తిరుమలాచార్యులు, మారుతీ చార్యులు పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం చేశారు. గుర్రం కొండలరావు దంపతులు, అలవల రాధయ్య దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు.

కనిగిరి రూరల్: తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఉగాది పండుగ పురస్కరించుకుని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. శోభకృత్ నామ సంవత్సరం ప్రతి ఇంటా శుభాలు జరగాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని సాయిబాబా గుడి, శంఖవరం అభయాంజనేయ స్వామి తదితర ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ ఉగాది తెలుగు లోగిళ్లలో నూతన కాంతులు నింపాలని ఆకాంక్షించారు. ఏఎంసీ చైర్మన్ వై సరితా ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వైఎం ప్రసాద్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి.సుజాత, పెన్నా ఏడుకొండలు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, దాసరి మురళీ, రామనబోయిన శ్రీను, వైస్ ఎంపీపీలు ధనుంజయ్, తిరుపతిరెడ్డి వేర్వేరుగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

పామూరు: శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మదన వేణుగోపాలస్వామి దేవస్థానంలో రుక్మిణీ సత్యభామా సమేత శ్రీమదన వేణుగోపాలస్వామికి అర్చకులు నారాయణం సత్యబాబు స్వామి మూలవిగ్రహమూర్తులకు అభిషేకం నిర్వహించి విశిష్ట పూజలు చేశారు. ఈసందర్భంగా స్వామి వార్ల ఉత్సవమూర్తులు ఆలయ ఉత్సవం నిర్వహించారు.అర్చకులు నారాయణం సత్యబాబు, దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగశ్రవణం వినిపించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నూతన పంచాంగాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ గద్దే ఏడుకొండలు, గుత్తిరాజా, యోగీశ్వరరెడ్డి, గద్దే సుధాకర్ పాల్గొన్నారు.

కనిగిరి(సీఎస్‌పురం): శోభకృత్ నామ తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ ప్రముఖ పుణ్యక్షేత్రాలైన భైరవకోన, నారాయణస్వామి వారి ఆలయాలతో పాటు అయ్యలూరివారిపల్లి సమీపంలోని తిరుమలకొండ తిరుమలనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల పూజారులు పంచాంగ శ్రవణం గావించారు.

ఉలవపాడు: మండల పరిధిలో ఉగాది డుగ ను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక వేణుగోపాల స్వామి దేవస్థానం, రత్నసాయి సురక్షిత మందిరం, కరేడులోని కాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో భక్తులు పూజలు చేశారు. వేదపండితులు పంచాంగ శ్రవణం వినిపించారు. ఇంటిల్లపాది ఉగాది పచ్చడి చేసుకుని మామిడి తోరణాలు కట్టారు. ఆలయాల్లో భక్తులు విశిష్ట పూజలు చేశారు.

పీసీపల్లి: మండలంలోని ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పెదయిర్లపాడు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు పలుకూరి సుబ్బారావు భక్తులకు పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం భక్తులకు శోభకృత నామ సంవత్సర ఉగాది విశిష్టతను వివరించారు.

హనుమంతునిపాడు: ఉగాది పర్వదిన వేడుకను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లను మామిడి తోరణాలతో అలంకరించి ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. షడ్రుచుల సమ్మేళనం ఉగాది పచ్చడి తయారు చేసుకొని ఇంటిల్లిపాది సేవించారు.


తిరుమలనాథ స్వామి ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు


మర్రిపూడిలో విష్ణుమూర్తి ఆలయంలో పంచాంగ శ్రవణం



సింగరాయకొండ : లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో

ముగిసిన గంధ మహోత్సవం


ఎమ్మెల్యే బుర్రా సమర్పించిన చాదర్, నైవేద్యాన్ని దర్గాకు సమర్పిస్తున్న నేతలు

- ఎమ్మెల్యే బుర్రా అందించిన పూజా వస్త్రం, నైవేద్యాన్ని దర్గాకు సమర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

కనిగిరి రూరల్: హజరత్ సయ్యద్ బాదుషా పాశ్శా హుస్సేనీ గంధ మహోత్సవం బుధవారంతో ముగిసింది. మంగళవారం రాత్రి నుంచి ప్రారంభమైన ఉరుసు కార్యక్రమాలు బుధవారం రాత్రి వరకు జరిగాయి. పాశ్శాహుస్సేనీ 125వ గంథం సందర్భంగా దర్గా వద్దకు కుల, మత, వర్గాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. మొక్కుబడులు ఉన్నవారు ఎంతో భక్తి శ్రద్ధలతో పూల్ చాదర్, గలఫ్‌లను ఉంచి మొక్కులను తీర్చుకున్నారు. రాత్రికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున 4 గంటలకు హజరత్ గంధాన్ని మేళతాళాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగించి దర్గా వద్దకు తీసుకువచ్చారు. ఎంతో నియమ నిష్టలతో భక్తులు స్వామి గంధాన్ని స్వీకరించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అందించిన నైవేద్యాన్ని, పూల్ చాదర్(పూజా వస్త్రాన్ని), గంధాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు హాజరత్ దర్గాకు సమర్పించారు. సీఐ బి.పాపారావు, పర్యవేక్షణలో ఎస్సై దాసరి ఆధ్వర్యంలో పోలీసులు భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ దంపతులు, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్ దంపతులు, డాక్టర్ రసూల్ దంపతులు, మాజీ ఎంపీటీసీ జిలానీ, కోఆప్షన్ సభ్యుడు చింతం శ్రీను, మాజీ వార్డు సభ్యుడు సయ్యద్ రసూల్, కె.పెద్దన్న, మాజీ ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, పి అరుణోధర్, ఎస్కే మన్సూర్, మున్నా, ద్రోణాదుల చెంచులు, ఎల్ఐసీ నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి


కబడ్డీ మ్యాచ్‌లో తలపడుతున్న క్రీడాకారులు


కబడ్డీ మ్యాట్‌ను ప్రారంభిస్తున్న గల్లా రామచంద్రరావు, అసోసియేషన్ సభ్యులు

చినగంజాం: ఉమ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానని శ్రీ భ్రమర టౌన్ షిప్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గల్లా రామచంద్రరావు అన్నారు. మ్యాట్‌పై శిక్షణ పొందేందుకు రూ. 3 లక్షలు విలువైన మ్యాట్‌ను జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు అందజేసే కార్యక్రమాన్ని బుధవారం రాత్రి చినగంజాం ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీ ఆవరణలో నిర్వహించారు. జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, డీఎస్పీ అన్ను వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ప్రకాశం జిల్లాలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీలో సత్తా చూపించ గలిగిన క్రీడాకారులున్నారని, ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రకాశం జిల్లా కబడ్డీ జట్టు ప్రతిభ కనబరచారన్నారు. జిల్లాలో క్రీడాకారులకు తగినట్లుగానే కబడ్డీని నేర్పగలిగిన కోచ్‌లు కూడా ఉన్నారని, క్రీడాకారులు మరింత మంది జిల్లా నుంచి తయారు కావాలని, జిల్లా పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టాలన్నారు. ప్రస్తుతం 20 కోట్ల మంది కబడ్డీని ఆసక్తిగా తిలకిస్తున్నారని, వారంతా జిల్లాలో తయారైన క్రీడాకారుల ఆటను కూడా చూడాలనే ఉద్దేశంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులుగా శిక్షణ పొందాలన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద కబడ్డీ మ్యాట్‌ను తొలిసారిగా జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు సమకూర్చిన ఆయనకు అందరూ ధన్యవాదాలు తెలియజేశారు. రామచంద్రరావును కబడ్డీ అసోసియేషన్ వారు కబడ్డీ మ్యాట్‌ను ప్రారంభించగా నిర్వాహకులు క్రీడాకారులచే ప్రదర్శన మ్యాచ్‌ను ఆడించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, జిల్లా కబడ్డీ మాజీ కార్యదర్శి శిఖరం రాంబాబు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. రామచంద్రరావు, వైస్ ప్రెసిడెంట్ శిరిగిరి రంగారావు, కార్పొరేటర్ ఈదర సురేష్ బాబు, చెరుకూరి పుల్లయ్య, నరేష్, దాసరి రమేష్, అంతర్జాతీయ క్రీడాకారుడు మరపాల గిరిబాబు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు నాగాంజనేయులు, శివ, ఉమామహేశ్వరరావు, జాతీయ, అంతర్జాతీయ, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

కాటంరాజు తిరునాళ్ల ప్రశాంతం

మార్కాపురం టౌన్: పెద్దరావీడు మండలంలోని గుండంచర్ల వద్ద అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న కాటంరాజు స్వామి తిరునాళ్ల భక్తులు, పోలీసులు, అధికారుల సహకారంతో ప్రశాంతంగా ముగిసిందని ఆలయ కమిటీ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్ పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానానికి రూ.4 లక్షలు వెచ్చించినట్లు చెప్పారు. వివాదాలకు తావివ్వకుండా బందోబస్తు నిర్వహించిన ముగ్గురు సీఐలు, 10 మంది ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, భక్తులకు అసౌకర్యం లేకుండా బస్సులు నడిపిన ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు గంగుల ఎల్లయ్య, ముంగమూరి పోలయ్య, నాగేశ్వరరావు, పల్లెబోయిన వెంకటరాజు, గంగరాజు, గురుప్రసాద్, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నగరోత్సవం

చీమకుర్తి: మారం వంశీకుల ఆధ్వర్యంలో బుధవారం చీమకుర్తిలో సాక్షిరామలింగేశ్వరస్వామి, శ్రీవేణుగోపాలస్వామి విగ్రహాల నగరోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీ. ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇసుకవాగులోని సాక్షి రామలింగేశ్వరస్వామి, శ్రీవేణుగోపాలస్వామిని ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయంలో పూజలు నిర్వహించారు.

ఆటో, బైక్ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు


రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన గోపాల రాజు


గాయాలైన సాంబ శివ

హనుమంతునిపాడు: మండల పరిధిలో కనిగిరి కంభం రహదారిలో రాత్రి ఆటో, బైక్ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం రాత్రి కనిగిరి-కంభం రహదారి ఆవువారిపల్లి, మల్లవరం క్రాస్ రోడ్డు వద్ద జరిగిది. వివరాల్లోకి వెళితే.. కర్నూలు జిల్లా గోనిగండ్ల మండలం కనిగాల గ్రామానికి చెందిన గోపాల అబ్రహం కుమారుడు గోపాల రాజు బైక్ పై స్వగ్రామం వెళుతున్నాడు. అదే సమయంలో వెంగపల్లి గ్రామానికి చెందిన రామయ్య కుమారుడు సాంబ శివ నందనవనం వైపు నుంచి పాల ఆటో లోడుతో వేగంగా కనిగిరి వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో మల్లవరం , ఆవులవారిపల్లి క్రాస్ రోడ్డు వద్ద వేగంగా వస్తున్న బైక్, ఆటో ఢీకొన్నాయి. ప్రమాదంలో కర్నూలు జి.రాజుకు కాలు విరిగి తలకు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. పాల ఆటో డ్రైవర్ సాంబశివకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వైభవంగా త్రిపురాంతకేశ్వరస్వామి గ్రామోత్సవం

త్రిపురాంతకం: ఉగాది పండగ సందర్భంగా శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి గ్రామోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. త్రిపురాంతకంలోని శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుంచి గ్రామంలో ఊరేగించారు. గ్రామోత్సవం సందర్భంగా చిన్నారులు కోలాటం ఆడుతూ ఉత్సవాన్ని ముందుకు నడిపించారు. స్వామి వారి విడిది గృహం వద్ద నైవేద్యం సమర్పించి అర్చకుడు విశ్వనారాయణశాస్త్రి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామోత్సవం ఏర్పాట్లను ఆలయాల ఈఓ చెన్నకేశవ రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ పద్మజ మల్లికార్జునరావు పర్యవేక్షించారు. అనంతరం గ్రామంలో పంచాంగ శ్రవణం చేశారు.


గ్రామోత్సవానికి హాజరైన భక్తులు

శింగరకొండలో నూతన భవనాలు ప్రారంభం

అద్దంకి రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ క్షేత్రంలో నూతనంగా నిర్మాణాలు చేపట్టిన వాణిజ్య సముదాయాలను, పరిపాలన కార్యాలయాన్ని దాతలు బుధవారం ప్రారంభించారు. పరిపాలన కార్యాలయాన్ని దాతలు శిద్యాద వెంకటేశ్వరరావు, సూర్యకుమారి కుటుంబ సభ్యులు, వాణిజ్య సముదాయాన్ని దాతలు ఒంటిపులి ఆంజనేయులు, దేరంగుల వెంకటేశ్వర్లు, బండారు వెంకటేశ్వర్లు, కంచపు శ్రీనివాసరావు ప్రాంభించారు.